క్లుప్తంగా

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం



నరసరావుపేట రూరల్: ఇస్సప్పాలెంలో వేంచేసియున్న మహంకాళి అమ్మవారి దేవస్థానం పునర్నిర్మాణానికి సత్తెనపల్లికి చెందిన దొంతు శ్రీలక్ష్మీనారాయణ, వెంకటకిరణ్మయి దంపతులు రూ.1,00,116లు విరాళంగా అందజేసారు. ఆలయంలోని కార్యాలయంలో గురువారం ఈఓ టి.సుధాకరరెడ్డికి విరాళం చెక్‌ను అందించారు. ఆలయ పునర్నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళం అందించాలని ఈఓ సుధాకరరెడ్డి కోరారు. ఆలయ పునర్నిర్మాణ విరాళాలకు ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుందని తెలిపారు.

కందిపంట విస్తీర్ణం పెంచాలి



చిలకలూరిపేటటౌన్: కందిపంటలను ఇతర పంటల్లో అంతరపంటగా సాగుచేయాలని జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి చెప్పారు. గురువారం మండలంలోని మానుకొండవారిపాలెం గ్రామంలో రైతులకు కంది సాగు, చిరుధాన్యాల వ్యాప్తి పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కంది విస్తీర్ణం తగ్గిపోవడంతో కందిపంటను అధిక విస్తీర్ణంలో సాగు చేయాలని సూచించారు. చేను గట్లపై కంది సాగు చేసి మంచి యాజమాన్య పద్ధతులు ఆచరించి దిగుబడి పెంచాలన్నారు. కందిపంటలో వచ్చు ఎండు తెగులు నివారణకు ట్రైకోడెర్మాతో విత్తన శుద్ధి చేయాలని సూచించారు. అనంతరం రైతులకు కందివిత్తనాలు అందజేశారు. కార్యక్రమంలో మానవవనరుల కేంద్రం డీడీఏ ఎం.శివకుమారి, ఏడీఏ మస్తానమ్మ, చిలకలూరిపేట ఏవో శ్రీలత, ఏఈవో శ్రీనివాసరావు, రాజ్యలక్ష్మి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రేపు కారుమంచిలో జగనన్న సురక్ష కార్యక్రమం

శావల్యాపురం: మండలంలోని కారుమంచి గ్రామసచివాలయం పరిధిలో ఈనెల 22న జగనన్న సురక్ష కార్యక్రమం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని ఎంపీడీవో పి. సీతారామయ్య గురువారం తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అర్హత కలిగిన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలనీ, సచివాలయ పరిధిలో వలంటీర్లు ఇంటింటి సర్వే కార్యక్రమం చేస్తున్నారన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నాదెండ్ల: ఇర్లపాడు 11 కేవీ ఫీడర్ మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈఈ ఆర్ అశోక్‌కుమార్ తెలిపారు. అమీన్ సాహెబ్ పాలెం సబ్‌స్టేషన్ పరిధిలో ఇర్లపాడు, బుక్కాపురం, ఎండుగుంపాలెం, రాజుగారిపాలెం, గున్నావారిపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు.

యడ్లపాడు ఎస్ఐగా సురేష్

యడ్లపాడు: శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా విధులు నిర్వహిస్తానంటూ ఎస్ఐ పి.సురేష్ చెప్పారు. పోలీస్ శాఖలో తాజాగా నిర్వహించిన సాధారణ బదిలీల్లో భాగంగా యడ్లపాడు స్టేషన్ ఎస్ఐ బదిలీ అయ్యారు. 2021 ఏప్రిల్ ఒకటిన యడ్లపాడు స్టేషన్‌కు వచ్చిన పైడి రాంబాబు 2023 జులై 19 వరకు ఎస్ఐగా విధులు నిర్వహించారు. రెండేళ్ల మూడునెలలు పనిచేసిన పెను సవాళ్లను ఎదుర్కొన్నారు. ప్రస్తుతం నకిరేకల్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పి.సురేష్, గతంలో తాడికొండ నియోజకవర్గంలోని ఫిరంగిపురం స్టేషన్‌లోనూ పని చేశారు. తాజా బదిలీల్లో భాగంగా సురేష్ యడ్లపాడు స్టేషన్ ఎస్ఐగా రాగా, ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న రాంబాబు జిల్లా ఎస్‌బీకి వెళ్లారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన సురేష్ మాట్లాడుతూ 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలందిస్తామన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

ఈపూరు: మండలంలోని గోపువారిపాలెం గ్రామంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేసి ఐదుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న రూ.2130లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్ఐ మహమ్మద్ ఫిరోజ్ తెలిపారు.

నరసరావుపేటలో...

నరసరావుపేట టౌన్: పేకాటాడుతున్న ముగ్గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.1100 స్వాధీనం చేసుకున్నట్లు వన్‌టౌన్ ఎస్ఐ ఎన్.వెంకటేశ్వరరావు గురువారం తెలిపారు. రామిరెడ్డిపేట పాలకేంద్రం ఎదుటి వీధిలో జూదం ఆడుతున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. అక్కడ పేకాడుతున్న ముగ్గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

జగనన్న సురక్షకు జనాదరణ

- వేర్వేరు ప్రాంతాల్లో కార్యక్రమాలు
- 11 రకాల సేవలతో స్థానికులు సంతృప్తి



పలుకూరులో జగనన్న సురక్షలో ధ్రువీకరణ పత్రాలు పొందిన లబ్ధిదారులు



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఏఎంసీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, కౌన్సిలర్లు



విప్పర్లపల్లిలో ధ్రువపత్రాలను అందజేస్తున్న తహసీల్దార్ అంకారావు



లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందజేస్తున్న కమిషనర్

బొల్లాపల్లి మండలంలో...

బొల్లాపల్లి: రుసుము లేకుండా ఉచితంగా అందజేసే పథకాలు, ధ్రువీకరణ పత్రాలు లబ్ధిదారులు తీసుకొని సద్వినియోగపరచుకోవాలని తహసీల్దార్ ఎ.వి.సుధాకర్ తెలిపారు. జగనన్న సురక్షలో భాగంగా మండలంలోని కనుమలచెరువు, పలుకూరు సచివాలయాల్లో గురువారం లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఆయా సచివాలయాల పరిధిలో వారం రోజుల పాటు జగనన్న సురక్షలో వలంటీర్లు ఇంటింటికీ తిరిగి సేకరించిన దరఖాస్తులను సచివాలయ సిబ్బంది నమోదు చేసుకొని ఉచితంగా లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్నామని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి 11 రకాల సేవలు ఈ పథకంలో ఉచితంగా లభిస్తున్నాయని తెలిపారు. అరకొరగా మిగిలిపోయిన కుటుంబాలకు సంక్షేమ పథకాలు సైతం అందజేయడం ఈ పథకంలో ముఖ్య ఉద్దేశమని, ఎవరైనా లబ్ధిదారులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు. కౌలు రైతులందరికీ కౌలుదారి కార్డులు జారీ చేస్తున్నామన్నారు. రెండు రోజుల్లో కనుమలచెరువు సచివాలయ పరిధిలో రీసర్వే పనులు ప్రారంభం జరుగుతాయన్నారు. మండలంలో ఇప్పటి వరకు 12 సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం పూర్తయిందని, 8290 మంది లబ్ధిదారులు ఈ పథకంలో లబ్ధి పొందారని వివరించారు. పల్నాడు జిల్లాలోనే బొల్లాపల్లి సచివాలయంలో అత్యధికంగా లబ్ధిదారులు లబ్ధిపొందారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బి.శ్రీనునాయక్, బి.హనుమానాయక్, జమునాబాయి, ఎం.దేప్లీబాయి, వై.ఎల్లమ్మ, ఎంపీటీసీలు బి.వస్తం నాయక్, కె.చినమంగమ్మ, కోఆప్షన్ మెంబరు షేక్ మౌలాలి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తి గురవయ్య, ఆర్. బీమిబాయి కృష్ణా నాయక్, ఇన్‌చార్జి ఎంపీడీవో షేక్ జిలానీబాషా, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ లబ్ధి

చిలకలూరిపేట: అర్హత ఉండి సాంకేతిక కారణాలతో సంక్షేమ పథకాలు లభించని వారికి లబ్ధి చేకూర్చేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్ చెప్పారు. పట్టణంలోని 13,14,17 వార్డులకు సంబంధించి జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతకు ముందు ఏ ప్రభుత్వం కూడా చేపట్టని గొప్ప కార్యక్రమం ఇదని తెలిపారు. అర్హత ఉండి సంక్షేమ పథకాల పరంగా ఇంకా ఎవరైనా అందని వారుంటే వారికి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు అందించి అర్హులను చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కుల, ఆదాయ, జనన, మరణ, వివాహ, ఆధార్ కార్డుకు ఫోన్ నంబర్ అనుసంధానం, భూహక్కు పత్రాలు, పంటసాగు కార్డులు, కొత్త రేషన్ కార్డు, లేదా రేషన్ కార్డు విభజన, కుటుంబ వివరాల్లో మార్పులు ఇలా 11 రకాల ధ్రువపత్రాలను ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా అందించే మహత్తర కార్యక్రమం అని తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల్లో 99 శాతం పారదర్శకంగా అమలు చేసిన ఘనత ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు అందేలా చూడడం, సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి వారికి త్వరితగతిన పథకాలు అందేలా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. చిట్టచివరి లబ్ధిదారుడికి కూడా న్యాయం చేకూర్చాలనే గొప్ప ఆశయంతో సీఎం వైఎస్ జగన్ ఈ బృహత్తర కార్యక్రమానికి నాంది పలికారని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు, సంబంధిత వార్డు కౌన్సిలర్లు షేక్ మీరాబి, షేక్ జమీలా, పుల్లగూర అనురాధ, సచివాలయ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

రొంపిచర్ల మండలంలో...

రొంపిచర్ల: గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు ఎలాంటి రుసుము లేకుండా వారికి అవసరమైన 11 రకాల ధ్రువపత్రాలను సత్వరమే అందించడం జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యమని మండల గృహసారథుల కన్వీనర్ విప్పర్లపల్లి గ్రామ సర్పంచ్ గాదె రామిరెడ్డి అన్నారు. విప్పర్లపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష గ్రామ సభకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. తమకు అవసరమైన ఆదాయ, కుల, రేషన్‌కార్డులు, కౌలుదారు కార్డులు, ఆధార్‌కార్డు, ఆధార్ ఫోన్‌తో అనుసందానం, రేషన్‌కార్డులో చేర్పులు, మార్పులు, తదితర సేవలను సురక్ష కార్యక్రమం ద్వారా ఉచితంగా పొందవచ్చు అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అందజేసిన అర్జీలను పరిష్కరించి 90 మందికి ధ్రువపత్రాలను తహసీల్దార్ అంకారావు అందజేశారు. అలాగే కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష గ్రామ సభలో 300 మందికి ధ్రువపత్రాలను అందించారు.సర్పంచులు నందిగం మంగమ్మ, బికారి నాయక్, ఉపసర్పంచ్ ఇగుటూరి రంగారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు కేతావత్ సోమ్లిబాయి, ఈవోపీఆర్‌డీ విజయరాము, డిప్యూటీ తహసీల్దార్ బాల వెంకటేశ్వర్లు, వీఆర్వోలు అంజిరెడ్డి, శ్రీనివాసరాజు, పంచాయతీ కార్యదర్శులు ఫిరోజ్, శివరామకృష్ణ, పలు శాఖల అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పథకాలు అందని వారికోసమే..

నరసరావుపేట: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులై ఉండి ఇప్పటి వరకు అందని వారికి అందజేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహన్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 30వ వార్డు ఏనుగుల బజారు సచివాలయం ఆధ్వర్యంలో ఆ ప్రాంతంలో సురక్ష సభను నిర్వహించారు. ఈ సందర్భంగా 676 మందికి ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో టీపీవో రామ్మోహనరావు, వార్డు నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పాఠశాలలో డిప్యూటీ డీఈవో తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న డిప్యూటీ డీఈవో వేణుగోపాల్

నాదెండ్ల: గణపవరం హెచ్‌డబ్ల్యూ ప్రాథమిక పాఠశాలను గురువారం డిప్యూటీ డీఈవో కె.వేణుగోపాలరావు సందర్శించారు. మధ్యాహ్న భోజనం నిర్వహణ తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న జగనన్న గోరుముద్ద మెనూ ప్రకారం అందుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. జగనన్న విద్యా కానుక పుస్తకాలు ఎంతవరకు అందాయి అనేది స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో సుమారు 200 మంది విద్యార్థులకు గాను 158 మంది హాజరుకావటంపై ఉపాధ్యాయులను ప్రశ్నించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలు చేశారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ



పాఠశాలకు క్రీడాసామగ్రి అందిస్తున్న బ్యాంకు సిబ్బంది

నాదెండ్ల: ప్రతి ఏడాది బ్యాంకు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బరోడా బ్యాంక్‌మేనేజర్ జయకర్ చెప్పారు. గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం బ్యాంకు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రూ.10 వేలు విలువైన క్రీడా సామగ్రిని ఇన్‌చార్జి హెచ్‌ఎం ఉషారాణికి అందించారు. ముందుగా బ్యాంకు ఆవరణలో కేక్ కట్ చేసి సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఖాతాదారులతో సమావేశం నిర్వహించారు. బ్యాంకు చేస్తున్న సేవలను ఖాతాదారులకు వివరించారు. ప్రతి ఏడాది విద్యా వ్యాప్తికి పాఠశాలలకు ఫర్నీచర్, విద్యా, క్రీడా సామాగ్రి అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జాయింట్ మేనేజర్ నాగయ్య, పీఎంసీ చైర్మన్ శంకరరెడ్డి, పీఈటీ జాస్తి శ్రీకాంత్, పీడీ వేణుగోపాల్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

సెకండ్ సెమిస్టర్ పుస్తకాల పంపిణీ



పాఠశాలలకు వాహనాల ద్వారా పుస్తకాలు పంపుతున్న అధికారులు

నాదెండ్ల: ఈ విద్యా సంవత్సరంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విద్యా శాఖ నుంచి సెకండ్ సెమిస్టర్ ఉద్యోగాలు ఈ నెల 22న రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేసేందుకు అన్ని పాఠశాలలకు వాహనాల ద్వారా శుక్రవారం అందించారు. సెకండ్ సెమిస్టర్‌కు గాను 17 వేల పుస్తకాలు ఆయా పాఠశాల హెచ్‌ఎంల చేతుల మీదుగా అందించనున్నట్లు ఎంఈవో ఆంజనేయులు, ఈమని కృష్ణారెడ్డి తెలిపారు. ఒకటి-తొమ్మిదో తరగతుల వరకూ 6,7 తరగతులకు మాథ్స్, సైన్స్, సోషల్, ఎన్‌సీఆర్‌సీ సిలబస్‌తో 9వ తరగతి మాత్రం పూర్తిగా మారిన సిలబస్‌తో, ఈ ఏడాది హిందీ నాన్‌డెయిల్ కూడా పుస్తకాలు అందిస్తున్నట్లు తెలిపారు.

సుస్థిర వ్యవసాయంపై అవగాహన సదస్సు



ముప్పాళ్లలో రైతులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ అరుణ

ముప్పాళ్ల: చిన్న, సన్నకారు రైతులు ప్రకృతి, సేంద్రియ వ్యవసాయం వైపు దృష్టి పెట్టాలని, అపరాల పంటలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని మండల వ్యవసాయాధికారి ఎం.అరుణ చెప్పారు. మండలంలోని బొల్లవరం గ్రామంలోని ఎస్సీకాలనీలో దళిత బహుజన రీసోర్సుసెంటర్ ఆధ్వర్యంలో చిన్న, సన్నకారు రైతులకు సుస్థిర వ్యవసాయంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు డీబీఆర్సీ ఏరియా కో-ఆర్డినేటర్ మేడే వెంకటరమణ అధ్యక్షత వహించారు. ఎస్సీ, ఎస్టీ కౌలు రైతులు ప్రభుత్వం అందించే సీసీఆర్సీ కార్డుల ద్వారా ప్రభుత్వం అందించే రైతుభరోసా సాయం, బ్యాంక్ రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ, ఎరువులు, పురుగుమందులు పొందే అవకాశం ఉంటుందన్నారు. తక్కువ పెట్టుబడి పెట్టే విధంగా పాత పద్ధతిలో గేదెల పేడ, మేకల ఎరువు, వేపపిండి కలిపి పంట వేయకముందే పొడి దుక్కిపై చల్లినట్లయితే భూమిలో సూక్ష్మజీవులు ఉత్పత్తి అవుతాయని, విత్తనాలు వేసిన తర్వాత మొక్క ఎదుగుదలకు ఉపయోగపడతాయన్నారు. పురుగుమందులు ఎక్కువగా వాడకుండా జీవామృతం తక్కువ పెట్టుబడితో రసాయనాలు తయారు చేసుకొని పిచికారీ చేసుకున్నట్లయితే ఆదాయం పెంచుకోవచ్చు. వీఏఏ శ్రీనివాసరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాజుపాలెం: చిన్న, సన్నకారు రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి పెట్టాలని పల్నాడు జిల్లా దళిత బహుజన రీజనల్ కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో చిన్న, సన్నకారు రైతులకు ప్రకృతి, సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కౌలు రౌతులు ప్రభుత్వం పంట సాగుదారుల చట్టం ద్వారా ఇస్తున్న సీసీఆర్‌సీ కార్డులు పొంది రైతు భరోసా, బ్యాంకు రుణాలను ఇన్‌పుట్ సబ్సిడీ, ఎరువులు, పురుగు మందులు, సబ్సిడీపై పొందాలని తెలిపారు. మండల ఏరియా కో-ఆర్డినేటర్ గద్దిపర్తి కోటిరత్నం, ఏపీఎం సునీత, ఏపీఓ చెవుల వెంకటేశ్వర్లు, కౌలు రైతులు పాల్గొన్నారు.

అంతరిక్ష పరిజ్ఞానంపై ఆసక్తి పెంచుకోండి



చిలకలూరిపేట: విద్యార్థులు అంతరిక్ష పరిజ్ఞానం పట్ల ఆసక్తి పెంచుకోవాలని మురికిపూడి జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం డి.ధనలక్ష్మి చెప్పారు. మండలంలోని మురికిపూడి జెడ్పీ హైస్కూల్‌లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ చంద్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానంపై క్విజ్ పోటీలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొలిసారిగా మానవుడు చంద్ర గ్రహంపై కాలుపెట్టిన రోజును అంతర్జాతీయ చంద్ర దినోత్సవంగా నిర్వహించుకుంటారని చెప్పారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు అంతరిక్ష పరిశోధనల గురించి తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జేవీవీ అధ్యక్ష, కార్యదర్శులు దార్ల బుజ్జిబాబు, కల్లి శ్రీనివాస రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు ఇమ్మానియేల్ రాజు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు నాదెండ్లలో గడప గడపకు..

నాదెండ్ల: మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామంలో సాయంత్రం 5 గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జెడ్పీటీసీ మస్తాన్‌రావు చెప్పారు. తిమ్మాపురం రోడ్డు, అంబేద్కర్ కాలనీ నుండి 9,10,11,12 వార్డుల్లో పర్యటన ఉన్నందున రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని హాజరుకానున్నట్లు తెలిపారు.

నేడు ఇర్లపాడులో జగనన్న సురక్ష

నాదెండ్ల: ఇర్లపాడు సచివాలయం వద్ద శుక్రవారం ఉదయం 9 గంటలకు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ అల్లడి రవికుమార్ తెలిపారు. కార్యక్రమానికి ఎంపీపీ తలతోటి రాణి, జెడ్పీటీసీ మస్తాన్‌రావు, తహసీల్దార్ ఏవీ రమణ, ఎంపీడీవో జాకీర్ హుస్సేన్, నాయకులు, అధికారులు హాజరుకానున్నట్లు తెలిపారు.

నేడు మండల పరిషత్ సమావేశం

నాదెండ్ల: మండల పరిషత్ సాధారణ సమావేశం శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జాకీర్‌హుస్సేన్ తెలిపారు. ఎంపీపీ తలతోటి రాణి అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, జెడ్పీటీసీ, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, హాజరుకావాలని కోరారు.

ఘనంగా బ్యాంక్ ఆఫ్ బరోడా వార్షికోత్సవం



చిలకలూరిపేట: బ్యాంక్ ఆఫ్ బరోడా 116వ వార్షికోత్సవాన్ని పట్టణంలోని చీరాల రోడ్డులో ఉన్న బాపూజీ వృద్ధాశ్రమంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు నిత్యావసర వస్తువులు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న స్థానిక బ్యాంక్‌ఆఫ్ బరోడా బ్రాంచి మేనేజర్ కిషోర్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో బ్యాంకింగ్ రంగంలో బ్యాంక్ ఆఫ్ బరోడా రెండో స్థానంలో ఉందని తెలిపారు. బ్యాంకు ద్వారా మధ్య, చిన్న తరహా వ్యాపారులకు, మహిళలకు వివిధ రుణాలతో పాటు గృహ రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ ప్రవీణ్‌చందర్, సిబ్బంది సురేష్, జితేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

23న మాస్టర్‌మైండ్స్ ప్రతిభా పురస్కారాలు

అత్యధిక మార్కులు సాధించిన జూనియర్ ఇంటర్ విద్యార్థులకు సన్మానం

నరసరావుపేట: ఈ ఏడాది జూనియర్ ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ప్రతిభ చూపించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అనే కార్యక్రమం ద్వారా సన్మానం చేస్తున్నట్లు మాస్టర్‌మైండ్స్ విద్యాసంస్థ అడ్మిన్, అడ్వైజర్ మట్టుపల్లి మోహన్ గురువారం పేర్కొన్నారు. నరసరావుపేట పట్టణంలోని వివిధ కళాశాలల్లో జూనియర్ ఇంటర్ చదివి పరీక్షా ఫలితాల్లో స్టేట్ సిలబస్‌కు చెందిన ఎంపీసీ గ్రూప్‌లో 430 ఆపై మార్కులు, బైపీసీలో 400 ఆపై మార్కులు, ఎంఇసీలో 470 ఆపై మార్కులు, సీఈసీలో 450 ఆపై మార్కులు పొందిన విద్యార్థులకు సన్మానించటం జరుగుతుందన్నారు. ఈనెల 23వ తేదీ ఆదివారం సాయంత్రం ఐదుగంటలకు నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కళాశాలలో కార్యక్రమం నిర్వహించి సర్టిఫికెట్లతో పాటు నగదు బహుమతి ఇవ్వబడుతుందన్నారు. దీనికి వచ్చే విద్యార్థినీ విద్యార్థులు వారి గుర్తింపు కార్డు ఆధార్ లేదా, కళాశాల ఐడెంటిటీ కార్డు, జూనియర్ ఇంటర్ పరీక్షల్లో సాధించిన మార్కుల జాబితా తీసుకొని రావాలన్నారు. ఉచిత రిజిస్ట్రేషన్ కోసం 89784 80385, 85558 30687 సంప్రదించాలన్నారు. అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నూతన వైద్యాధికారిగా రాధాకృష్ణన్

శావల్యాపురం: స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన వైద్యాధికారిగా యం.రాధాకృష్ణన్ నియమాకం అయినట్లు ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డ్రాయింగ్ అధికారి వేముల వెంకట భాస్కర్ గురువారం తెలిపారు. నూతన వైద్యాధికారి రేపల్లె మండలం ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీపై ఇక్కడకు వస్తున్నట్లు చెప్పారు. నూతన వైద్యాధికారి నేడు ఉదయం 11 గంటలకు బాధ్యతలు స్వీకరిస్తారన్నారు.

జాజ్‌కార్డు కూలీలు ఆధార్ అనుసంధానం చేయాలి

ఏపీడీ బూసిరెడ్డి



సదస్సులో పాల్గొన్న అధికారులు

శావల్యాపురం: ఉపాధి పథకంలో జాబ్‌కార్డు కల్గిన కూలీలు తప్పనిసరిగా ఆధార్‌కు అనుసంధానం చేయాల్సిన ఆయా గ్రామాల్లోని ఫీల్డ్ అసిస్టెంట్స్‌పై ఉందని వినుకొండ క్లస్టర్ ఏపీడీ ఈవూరి బూసిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్స్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 38 వేల 349 మంది కూలీలకు పనిదినాల కల్పించాల్సి ఉండగా ఇప్పటి వరకు 2 లక్షల 10 వేల 523 మందికి పనిదినాలు కల్పించామన్నారు. మండలంలో 15 గ్రామపంచాయతీలు ఉండగా ప్రస్తుతం 6 పంచాయతీల్లో కూలీల వివిధ రకాల పనులు చేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో బొల్లాపల్లి, వినుకొండ, నూజెండ్ల మండలాల్లో రోజుకు 3 వేల మంది ఉపాధి పనులు చేస్తున్నారన్నారు. అర్హత కలిగిన చిన్న-సన్నకారు రైతులందరూ నీటి వసతి ఆధారంగా ఉద్యాన పంటల సాగువైపు ఆసక్తి చూపాలన్నారు. ఈ సాగు చేసిన ఒక్కో రైతుకు మూడు సంవత్సరాల సాగు ఆధారంగా రూ.1.50 వేల రూపాయలు ఉపాధి పథకం మంజూరు చేస్తుందన్నారు. మండలంలోని శానంపూడి గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ లక్కపోగు పెద గంగయ్య 2021 ఆగస్టు నెల నుంచి విధుల్లోకి హాజరు కాకపోవడంతో పాటు వేతనం నిలుపుదల చేశామని, సీనియర్ మెట్ పర్యవేక్షణలో గ్రామంలో ఉపాధి పనులు చేయిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమై జీవితకాలం పోరాడారు



సీఆర్ మోహన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సీపీఐ నాయకులు

చిలకలూరిపేట: ప్రజా సమస్యల పరిష్కారం కోసం జీవితకాలం శ్రమించిన మహోన్నత వ్యక్తి సీఆర్ మోహన్ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జంగాల అజయ్‌కుమార్ చెప్పారు. సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు సీఆర్ మోహన్ ద్వితీయ సంస్మరణ సభ గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధత కలిగిన నాయకుడిగా సీఆర్ మోహన్ కమ్యూనిస్టు పార్టీలు చివరి కొనసాగారని తెలిపారు. జీవించినంత కాలం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించిన సీఆర్ ఎందరికో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జాతీయ కార్యదర్శి షేక్ గని, పల్నాడుజిల్లా కార్యదర్శి ఎ.మారుతీ వరప్రసాద్, ఏరియా కార్యదర్శి నాగబైరు రామ సుబ్బాయమ్మ, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతిలో మిర్చి నారుమళ్లు



బలుసుపాడులో మిర్చి నర్సరీలను పరిశీలిస్తున్న ఉద్యానశాఖాధికారి శ్రీనిత్య

పెదకూరపాడు: యాజమాన్య పద్ధతిలో మిర్చి నారుమళ్లు పెంచుకోవాలని ఉద్యానశాఖాధికారి శ్రీనిత్య సూచించారు. మండలంలోని బలుసుపాడు, 88 త్యాళ్లూరు గ్రామాలలో గురువారం ఆమె నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు.

నారుపెంచే విధానం, కలుపు నివారణకు తీసుకోవలసిన చర్యలను గురించి వివరించారు. నర్సరీలలో జవాబుదారీ విధానం ఉండాలని, రిజిష్టర్లు మెయింటన్ చేయాలని, రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.